• ఈ వారం విద్యలో..

| సోమవారం | మంగళవారం | బుధవారం | గురువారం | శుక్రవారం | శనివారం | ఆదివారం |
|---|---|---|---|---|---|---|
| జనరల్ స్టడీస్/ఆర్ఆర్‌బీ Tenth Class Special | జనరల్ స్టడీస్/ఆర్ఆర్‌బీ Tenth Class Special | జనరల్ స్టడీస్/ఆర్ఆర్‌బీ Tenth Class Special | జనరల్ స్టడీస్/ఆర్ఆర్‌బీ Tenth Class Special | జనరల్ స్టడీస్/ఆర్ఆర్‌బీ Tenth Class Special | జనరల్ స్టడీస్/ఆర్ఆర్‌బీ Tenth Class Special | లెర్న్ ఇంగ్లిష్/ Learn English Tenth Class Special |

# 'నయాగరా' జలపాతం ఏ నదిపై ఉంది?

ముల్కల రమేష్
సబ్జెక్టు నిపుణులు

## జనరల్ స్టడీస్
### వరల్డ్ జాగ్రఫీ
ప్రత్యేకం

## ఖండాలు - వివరాలు

**1. కింది వాటిలో భూమధ్యరేఖను రెండుసార్లు ఖండిస్తూ దక్షిణ అట్లాంటిక్ మహాసముద్రంలో కలిసే నది ఏది?**
1) నైలు 2) ఆరెంజ్
3) జైరె 4) జాంబెజీ

**2. ఆఫ్రికా ఖండంలో అతి పెద్దదైన 'విక్టోరియా' జలపాతం ఏ నదిపై ఉంది?**
1) కాంగో 2) జాంబెజీ
3) నైలు 4) నైగర్

**3. ఏ దేశ తీరాన్ని 'గోల్డ్ తీరం' (Gold Coast) అని పిలుస్తారు?**
1) భారత తీరం 2) నైజీరియా తీరం
3) శ్రీలంక తీరం 4) ఘనా తీరం

**4. విస్తీర్ణపరంగా ఆఫ్రికా ఖండంలో అతిపెద్ద దేశం ఏది?**
1) సూడాన్ 2) ఈజిప్టు
3) నైజీరియా 4) దక్షిణాఫ్రికా

**5. కింది వాటిలో 'సెంట్రల్ అమెరికా'కు చెందని దేశం ఏది?**
1) గ్వాటిమాలా 2) నికరాగ్వా
3) అలస్కా 4) కోస్టారికా

**6. కింది వాటిలో 'లైట్ హౌస్ ఆఫ్ ది పసిఫిక్' అని దేన్ని పిలుస్తారు?**
1) పనామా 2) బెలిజె
3) హోండూరాస్ 4) ఎల్‌సాల్వెడార్

**7. ప్రపంచంలో అతి పెద్ద ద్వీపం ఏది?**
1) అరేబియా 2) గ్రీన్‌లాండ్
3) ఆస్ట్రేలియా 4) శ్రీలంక

**8. కింది వాటిలో ఏ నగరాన్ని 'బిగ్ యాపిల్' అని పిలుస్తారు?**
1) న్యూయార్క్ 2) శాన్‌ఫ్రాన్సిస్కో
3) లాస్ ఏంజిల్స్ 4) చికాగో

**9. కింది వాటిలో సరికానిది ఏది?**
1) ప్రపంచంలో అతిపెద్ద మంచినీటి సరస్సు – సుపీరియర్
2) ఉత్తర అమెరికా ఖండంలో అత్యంత ఎత్తైన శిఖరం – మెకిన్లీ
3) ఒంటారియో, ఇరీ సరస్సుల మధ్య ఉన్న జలపాతం – విక్టోరియా
4) సియోర్రా–నెవడా శ్రేణులు ఉత్తర అమెరికాలో ఉన్నాయి

**10. ప్రపంచంలో అతి పెద్దదైన 'నయాగరా' జలపాతం ఏ నదిపై ఉంది?**
1) మిసిసిపీ 2) సెయింట్ లారెన్స్
3) కొలరాడో 4) నైలు

**11. ఉత్తర అమెరికా ఖండంలో అతి పెద్ద నది ఏది?**
1) కొలరాడో 2) సెయింట్ లారెన్స్
3) మిసిసిపీ 4) కొలంబియా

**12. కింది వాటిలో 'లాండ్ ఆఫ్ లిల్లీ'గా దేన్ని పిలుస్తారు?**
1) మెక్సికో 2) కెనడా
3) గ్వాటిమాలా 4) పనామా

**13. దక్షిణ అమెరికా ఖండానికి సంబంధించి కింది వాటిలో సరికాని వ్యాఖ్య ఏది?**
1) దీన్ని 'పక్షి ఖండం' అని పిలుస్తారు
2) ఈ ఖండాన్ని 'ల్యాండ్ ఆఫ్ సూపర్ లేటివ్స్' అని కూడా అంటారు
3) ఈ ఖండం ఆకు ఆకారంలో ఉంటుంది
4) ప్రపంచంలో విస్తీర్ణ పరంగా ఇది మూడో పెద్ద ఖండం

**14. ప్రపంచంలోనే ఎత్తైన జలపాతం 'ఏంజెల్' ఏ నదిపై ఉంది?**
1) ఒరినాకో 2) అమెజాన్
3) కొలంబియా 4) కాంగో

**15. 'కాఫీ బౌల్ ఆఫ్ ది వరల్డ్' అని ఏ దేశాన్ని పిలుస్తారు?**
1) కాంగో 2) గినియా
3) బ్రెజిల్ 4) వెనిజులా

**16. దక్షిణ అమెరికాలో పగులు లోయ ద్వారా ప్రవహించే నది ఏది?**
1) ఒరినాకో 2) మాగ్డలీనా
3) నైలు 4) పరానా

**17. ప్రపంచంలోని పర్వత శ్రేణుల్లో అత్యంత పొడవైన పర్వతాలు ఏవి?**
1) హిమాలయాలు
2) రాకీ పర్వతాలు
3) అపలేచియన్ పర్వతాలు
4) ఆండిస్ పర్వతాలు

**18. సెయింట్ లారెన్స్ దీవి ఏ మహాసముద్రంలో ఉంది?**
1) అట్లాంటిక్ మహాసముద్రం
2) పసిఫిక్ మహాసముద్రం
3) హిందూ మహాసముద్రం
4) దక్షిణ మహాసముద్రం

**19. 'సూర్యుడిని అనుసరించి వర్షపాతం కలిగిన ఖండం' అని దేన్ని పిలుస్తారు?**
1) ఆసియా 2) యూరప్
3) దక్షిణ అమెరికా 4) ఉత్తర అమెరికా

**20. ప్రపంచంలో అత్యంత ఎత్తులో ఉన్న రాజధాని నగరం ఏది?**
1) లాపాజ్ 2) జకార్తా
3) లుసాకా 4) కంపాలా

**21. కింది వాటిలో రాగిని అత్యధికంగా ఉత్పత్తి చేసే దేశం ఏది?**
1) బ్రెజిల్ 2) వెనిజులా
3) చిలీ 4) బొలీవియా

**22. మెకంజీ నది ఏ ఖండంలో ఉంది?**
1) ఆస్ట్రేలియా 2) దక్షిణ అమెరికా
3) ఉత్తర అమెరికా 4) ఆఫ్రికా

**23. దక్షిణ అమెరికా ఖండంలో ఎత్తైన ప్రాంతం ఏది?**
1) విన్సన్ మాసిఫ్ 2) కోషియాస్కో
3) బ్లాంక్ శిఖరం 4) అకన్ కాగువా

**24. కింది వాటిలో 'పక్షిపాద డెల్టా'ను ఏర్పరిచే నది ఏది?**
1) అమెజాన్ 2) మిసిసిపీ
3) నైలు 4) కొలంబియా

**25. నదులు – అవి ఉన్న ఖండాలకు సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?**
1) ఆరెంజ్ నది – ఆఫ్రికా
2) సెయింట్ లారెన్స్ నది – యూరప్
3) ఒరినాకో నది – దక్షిణ అమెరికా
4) ఐరావతి నది – ఆసియా

**26. దేశాలు– రాజధానులకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?**
1) కజకిస్తాన్ – ఆస్తానా
2) యెమెన్ – సనా
3) టర్కీ – అంకారా
4) దక్షిణ కొరియా – నాంఫెన్

**27. 'ఐరోపా జబ్బు మనిషి' (Sickman of Europe)గా ఏ దేశాన్ని పేర్కొంటారు?**
1) టర్కీ 2) ఇటలీ
3) పోలండ్ 4) బల్గేరియా

**28. 'మృతలోయ' ఏ ఎడారి ప్రదేశంలో ఉంది?**
1) సహారా2) సోనారన్
3) అటకామా 4) థార్

**29. ఆఫ్రికా ఖండం నైరుతి భాగంలో విస్తరించి ఉన్న ఎడారి ఏది?**
1) పెటగోనియా 2) సహారా
3) కలహారి 4) సోనారన్

**30. కింది వాటిలో 'సిలికాన్ వ్యాలీ' అని ఏ నగరాన్ని పిలుస్తారు?**
1) న్యూయార్క్ 2) శాన్‌ఫ్రాన్సిస్కో
3) లాస్ ఏంజిల్స్ 4) చికాగో

**31. సెంట్రల్ అమెరికా దేశాలకు, దక్షిణ అమెరికాకు మధ్య ఉన్న సింధు శాఖ ఏది?**
1) మెక్సికో సింధు శాఖ
2) డరియస్ సింధు శాఖ
3) పనామా సింధు శాఖ
4) సెయింట్ లారెన్స్ సింధు శాఖ

**32. అమెజాన్ నది ఏ దేశంలో జన్మిస్తుంది?**
1) గినియా 2) బ్రెజిల్
3) పరాగ్వే 4) పెరూ

### ఆఫ్రికా ఖండంలోని ప్రాంతాలు - వివిధ జాతులు

- సహారా ఎడారి – సెమైట్లు, టౌరెన్‌లు, జెరీబాలు
- వాయవ్య ఆఫ్రికా – హామైట్లు
- దక్షిణాఫ్రికాలో నివసించే డచ్చి దేశస్థులు – బోయర్‌లు
- దక్షిణ మధ్య ఆఫ్రికా – బంటూలు
- కలహారి ఎడారి – బుష్‌మెన్‌లు, హటెన్ టాట్స్
- దక్షిణాఫ్రికాలోని తూర్పు భాగం – జూలు
- కెన్యా దేశం – కికుయు
- కాంగో పరీవాహక ప్రాంతం – పిగ్మీలు
- లైబీరియా దేశం – జాబో

### ఆసియా ఖండంలోని వివిధ జాతులు

- శ్రీలంక – వెడ్డాలు
- మలేషియా – సెమాంగ్, సకాయి
- అరేబియా – బిడౌనియన్లు
- వాయవ్య పాకిస్తాన్ – మహాసూద్, ఆఫ్రిది
- పశ్చిమ సైబీరియా – సమోయిడ్లు
- సుమత్రా – కాబూలు
- బోర్నియా – దయాకా
- న్యూగినియా – పపువా
- సైబీరియాలో ఉండే మిశ్రమ జాతి – టార్టర్స్

### ఆస్ట్రేలియా ఖండంలోని వివిధ జాతులు

- న్యూజిలాండ్ – కివీస్, మావోరీలు
- ఆస్ట్రేలియా – బిండిబాలు
- ఆస్ట్రేలియాలోని స్థానికులు – అబోరిజన్‌లు

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 3 | 2) 2 | 3) 4 | 4) 1 | 5) 3 |
| 6) 4 | 7) 2 | 8) 1 | 9) 3 | 10) 2 |
| 11) 3 | 12) 2 | 13) 4 | 14) 1 | 15) 3 |
| 16) 2 | 17) 4 | 18) 2 | 19) 3 | 20) 1 |
| 21) 3 | 22) 3 | 23) 4 | 24) 2 | 25) 2 |
| 26) 4 | 27) 1 | 28) 2 | 29) 3 | 30) 2 |
| 31) 3 | 32) 4 | | | |

### ఉత్తర అమెరికా ఖండంలోని వివిధ జాతులు

- కెనడా, టండ్రా, గ్రీన్‌లాండ్ ప్రాంతం – ఎస్కిమోలు
- ఉత్తర అమెరికాలో – ఇస్లుట్
- నైరుతి, కెనడా, వాయవ్య అమెరికా – బ్లాక్ ఫీట్
- రాకీ పర్వతాలకు, ముస్సోరికి మధ్య గల తెగ – రెడ్ ఇండియన్స్

## గతంలో అడిగిన ప్రశ్నలు

**1. కింది వాటిలో కెనడాతో సరిహద్దును పంచుకోకుండా ఉండే గ్రేట్ లేక్ ఏది?**
1) ఈరీ
2) మిచిగాన్
3) అంటారియో 4) హ్యూరాన్

**2. కింది వాటిలో యురేనియం గనులకు ప్రసిద్ధి చెందిన ప్రదేశం ఏది?**
1) యూరల్స్
2) న్యూ మెక్సికో
3) కటంగా 4) మెసాబీ రేంజి

**3. 'టాక్లా మాకన్' ఏ దేశంలో ఉంది?**
1) చైనా
2) ఉజ్బెకిస్తాన్
3) టర్క్‌మెనిస్తాన్ 4) ఇండియా

**4. అతి పెద్ద, లోతైన తాజా నీటి సరస్సు సైబీరియాలో ఏ ప్రాంతంలో ఉంది?**
1) బైకాల్
2) గ్రేట్ బేర్ లేక్
3) బల్కాష్ 4) టిటికాకా

**5. అట్లాస్ పర్వతం ఏ ప్రాంతంలో ఉంది?**
1) ఉత్తర–పశ్చిమ ఆఫ్రికా
2) సెంట్రల్ ఏసియా
3) దక్షిణ అమెరికా
4) పశ్చిమ ఆస్ట్రేలియా

**6. కింది వాటిలో 'ఫిలిప్పైన్స్'లో ఉన్న ఒక ముఖ్యమైన ద్వీపం ఏది?**
1) హొక్కైడో 2) కుషు
3) మిన్డనావో
4) కామ్ చట్కా

**7. ప్రపంచంలో అత్యంత ఎత్తైన జలపాతం ఏ దేశంలో ఉంది?**
1) వెనెజులా
2) దక్షిణాఫ్రికా
3) నార్వే 4) న్యూజిలాండ్

**8. ప్రపంచంలో బంగారం అధికంగా ఉత్పత్తి చేసే దేశం?**
1) భారత్
2) దక్షిణాఫ్రికా
3) చైనా 4) బ్రెజిల్

**9. ప్రపంచంలో రెండో పొడవైన నది ఏది?**
1) నైలు
2) అమెజాన్
3) ఓబ్ 4) యంగ్

**10. నయాగరా జలపాతం ఎక్కడ ఉంది?**
1) యూరప్
2) ఉత్తర అమెరికా
3) దక్షిణ అమెరికా 4) ఆఫ్రికా

**11. భారతదేశానికి యూరప్‌కు మధ్య మార్గాన్ని తగ్గించిన కాలువ ఏది?**
1) బకింగ్‌హామ్ కాలువ
2) సూయజ్ కాలువ
3) ఇందిరాగాంధీ కాలువ
4) పనామా కాలువ

**12. 'కార్డమమ్' (ఏలక్కాయలు) పర్వతాలు ఎక్కడ ఉన్నాయి?**
1) లావోస్
2) కాంబోడియా
3) వియత్నాం
4) థాయిలాండ్

### సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 1) 2 | 2) 3 | 3) 1 | 4) 1 |
| 5) 1 | 6) 3 | 7) 1 | 8) 2 |
| 9) 2 | 10) 2 | 11) 2 | 12) 2 |

epaper.sakshi.com